## కథ

పూజకొర్ల పురుషుడు, పుణ్యం కొద్దీ పుత్రులూ అంటారు.. ఆ లిస్ట ోనే కోకదానం కొద్దీ కోడళ్లూ! మహల క్ష్మమ్మ మంచి కోకలు ానం చేయలేదు కాబోలు కోమలి దొరి కింది! అంటే కోమలి గయ్యాళి దుష్టురాలు అని కాదు. ఆమె మనసు వెన్నకన్నా కోమలం. కాస్త వేడికే రిగి ప్రవహిస్తుంది. ఎదే లోపం!

కొత్తకాపురం చూడ్డానికి తొ ్రమూడి నుంచి మహాలక్ష్మమ్మ కొడుకు ఇంటికొచ్చింది.

# తెలుగు

అత్తగారు ఇంటిలో అడుగుపెట్టగానే- ు చేసే కాఫీ బ్రహ్మాండం అట, వంట అద్భుతం . మీ అబ్బాయి చెప్పారంటూ ఉబ్బేసి వంటగది ప్ గించేసిన కోడలుపిల్ల తను మాత్రం టీవీ ఎం ట తిష్టవేసేది.

భర్త ఇంటిలో వున్న కాసేపూ ముళ్లమీద న్న ట్నుండి అతడు ఆఫీసుకి పోగానే చెంగున ద కి టీవీ ముందు సెటిల్ అయిపోయే కోమలిని చూశాక మహాలక్ష్మమ్మ కూడా పని తొందరగా ముగించి కోడలు ప్రక్కనే చేరి మూడు నాలుగు రోజులు టీవీ చూశాక గ్రహించిందేమంటే-

తెలుగు సీరియల్స్ ఎన్ని రోజులైనా ఒక్క అంగుళం కూడా కదలవు! మొదటి ఎపిసోడ్ చూడలేదన్న బాధా అక్కరలేదు. దర్శక నిర్మాతల అడుగ తే నూతన శతాబ్దంలోకి! కానీ ఆలోచనలు మా ం యాభై ఏళ్ల క్రితం సినిమా రీళ్లలోనే! ఏ దృశ న్ని ఎంతసేపు, ఎలా చూపితే హృదయానికి క తుంది- అన్న ప్రాథమిక అంశాలు కూడా ెలి యని అర్భకులీ దర్శకులు!

ఒక సీరియల్‌లో- అందాన్ని ఆరాధించే ిజె స్‌మాన్‌కి నల్లని కొడుకు. పైగా బుగ్గమీద ని పెద్ద మచ్చ. దాంతో వాడు నా కొడుకే కాదని గు రుతుంటాడీ పెద్దమనిషి. అందంగా వున్న న్న కొడుకుని అందలం ఎక్కించి పెద్దవాడిని తిడ ా వుంటాడు. స్వీట్లూ, బొమ్మలూ, బట్టలూ న్నీ చిన్న కొడుక్కే. పెద్దవాడు వాటిని ముట్టు డా నికి వీల్లేదు. తండ్రి దన్ను చూసుకుని ఆ ్ర వెధవ కూడా అన్న మీద చెలరేగిపోతూ ఉంట ు.

ఆ పరిస్థితిలో ఏ తల్లి అయినా ఏం చేయా ?

చిన్న కొడుకు వీపు మీద రెండు తగ చ్చి బుద్ధి చెప్పాలి. భర్తని మందలించాలి. కానీ ఆ హా తల్లి అదేమీ చేయకుండా నీటుగా మేకప్ చేస ని కన్నీళ్లు పెట్టుకుంటూ ఉంటుంది. పైగా న్న కొడుకు గదిలోని స్వీట్స్ దొంగిలించి తెచ్చి ద్ద కొడుక్కిచ్చి దొంగతనం బయటపడగా తిట్ల ని మరింతగా భోరుమంటుంది. ఆహా దర్శ త్వ ప్రతిభ!

నల్లగా వుండడం నేరం కాదనీ- కావాలంటే నల్లమచ్చని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా తొలగించవచ్చనీ- తొత్తరమూడి లాంటి కుగ్రామంలో పుట్టి, ఐదో క్లాసుతో చదువు ఆపేసి అర్వై ఏళ్లుగా అదే గ్రామంలో పాతుకుపోయిన మహాలక్ష్మమ్మకి కూడా తెలుసు. ఆమాత్రం కూడా ఇంతోటి ఆ బిజినెస్‌మాన్‌కి తెలియదు. మహా దర్శకునికీ తెలియదు. హే భగవాన్! అనుకుంది.

మెడమీద తలకాయ ఉండి, దానిలో కాస్తయినా గుంజు వున్న ఎవరైనా- ఆస్తి అంతా ఒక కొడుక్కి, అప్పులు మాత్రం ఇంకో కొడుక్కీ వీలునామా రాస్తాడా? రాస్తే గనక యిదేం అన్యాయం అని అడగకుండా అప్పులే మహాప్రసాదంగా

**''ఒసేయ్ పిల్లా! భర్త హృదయానికి దగ్గర దారి పొట్ట నుంచే. తృప్తిగా భోజనం పెడితే చాలు భర్త వశుడైపోతాడు. ఔనుగానీ మావాడికి నువ్వెన్నిసార్లు తృప్తిగా భోజనం పెట్టావే?'' కోమలి తల వాలిపోయింది. టీవీ ధ్యాసలో పడి- ఎప్పుడూ ఉడికీ ఉడకని మెతుకులు, ఉప్పలేని పప్పు, కారం కూరలే తను వడ్డించేది. భర్త మంచివాడు కాబట్టి సర్దుకుపోయేవాడు.**

భావించి పరమానందం చెందుతాడా ఏ చవటైనా? చవట తండ్రికి తగిన చవటన్నర కొడుకు! అదంతా చూస్తూ ఆ మహాతల్లి షరా మామూలుగా భోరు భోరు!

సెంటిమెంట్ బ్రహ్మాండంగా పండించినట్టు దర్శకుడు చంకలు గుద్దుకున్నా మహాలక్ష్మమ్మకి మాత్రం దర్శకుని ప్రతిభకు నవ్వు తన్నుకొస్తోంది!

ఒకసారి పొరపాటున సంతకం పెట్టేస్తే దాన్ని సవరించుకోవడానికి ఎన్నో మార్గాలున్నాయని చదువు, సంధ్యాలేని తొత్తరమూడి బామ్మగారికూడా తెలుసు కాని మన మహత్తర దర్శకులకు మాత్రం తెలియదు! కర్మ కర్మ!

తొతర తొతర తొయ్యా పాటతో ప్రారంభం అయే ఇంకో సీరియల్‌లో మాడిపోయిన ముద్ద పప్పు ముఖంలాంటి డాక్టర్ ఒకడుంటాడు. అతడ్ని భార్య, అత్త- ఒరేయ్ అని పిలుస్తూ నానా విధాల అవమానిస్తోంటే ఆ మగ మహారాజు- ఇలాంటి అవమానాల్ని ఓర్చుకోవాలి- అంటూ సుద్దులు చెబుతూ ఉంటాడు. చీమూ నెత్తురూ లేని చవట! అలాంటి చచ్చు డాక్టర్‌ని సృష్టించిన రచయిత, దర్శకుల్ని తొత్తరమూడి కాలువలో మళ్లీ లేవకుండా తొక్కేయాలి అన్నంత ఆవేశం కలిగింది మహాలక్ష్మమ్మకు!

మరో సీరియల్‌లో భార్యాభర్తలిద్దరూ లాయర్లే. ఒక కేసులో భార్య తనని ఓడించిందని తిక్కరేగి- దొంగ సాక్ష్యాలు చెప్పించి నీ నుంచి విడాకులు తీసుకుంటానని ఛాలెంజ్ చేసి అలాగే చేస్తాడు. కోడలు మంచిదే అని తెలిసిన అత్తగారు కూడా వ్యతిరేక సాక్ష్యం చెబుతుంది.

''న్యాయం గెలుస్తుంది. నేను నీ తరఫున వాదించి గెలిపిస్తానని''- పిత్తపరిగిలాగ ఎగురుతూ ఇతరులకు భరోసా యిచ్చే లాయరమ్మ స్వంత విషయంలో గుడ్లు మిటకరించుకొని ఉండిపోతుంది కోర్టులో!

ఈ సీరియల్స్ అన్నీ రోజూ చూస్తూ- కోమలి హృదయం అతి కోమలం కదా- టీవీ పాత్రలు భోరుమని ఏడుస్తోంటే వాటితో శృతికలిపి తనూ హృదయ విదారకంగా ఏడ్చేసేది. విలువైన పవిత్రమైన కన్నీళ్లను చవట టీవీ మీద ఎందుకు ఖర్చు పెట్టేస్తావే అని అత్తగారు మందలించినా ఆమె దుఃఖం ఆగేది కాదు.


ఎలాంటి ప్రజలకు అలాంటి ప్రభుత్వమే దక్కుతుందని ఒక సూక్తి. అలాగే వెర్రిబాగుల జనానికి వెర్రిమొర్రి సీరియల్సే దక్కుతాయి!

కోడలికి చెప్పాల్సింది చెప్పి మహాలక్ష్మమ్మ తొత్తరమూడికి వెళ్లిపోయిన నెల రోజులకు కోమలి

ఆరోగ్యం క్షీణించింది.

ఏమీ తినదు. ఏ పనీ చేయదు. బెంగ బె ఁగా శూన్యంలోకి చూస్తూ ఉండిపోతుంది. కళ్ల ంచి ధారాపాతంగా కన్నీళ్లు! అప్పుడప్పుడు- వ్య, సౌందర్య, గోపాలం అని ఏవేవో పేర్లు కలవ స్తూ ఉంటుంది. ఏ డాక్టర్‌కి చూపించినా డబ్బు ఁ లిం దిగానీ జబ్బు ఒదలలేదు. ఏం చేయాలో చక శ్రీధర్ తలబాదుకుంటూ ఉండగా-అమ్మా ుని తొత్తరమూడికి పంపించు. నేను ఁ సు కుంటా-అని అమ్మ రాసిన ఉత్తరం అందిం

తొత్తరమూడిలో ఏ ఇంటికీ ఏసీ లేదు. గ్రైండర్ లేదు. గీజరూ లేదు. ముఖ్యంగా టీవీలూ, డాక్టర్లూ లేకపోవడంతో ప్రజలకు రోగాలూ లేవు! శ్రీధర్ భార్యను తీసుకొచ్చి దింపి వెళ్లిపోయాడు. వెళ్లేముందు ''గచ్చాకు పుచ్చాకు వైద్యం మొదలుపెడతావా



ఏమిటి?'' అని గాభరాగా అడిగాడు.

''గచ్చాకు, పుచ్చాకు కాదు గానీ కాస్త గడ్డి పెడతా'' అని నవ్వేసింది మహలక్ష్మమ్మ.

ఉపచారాలు చేస్తున్న కొద్దీ కోమలి ోగం ఎక్కువ అవుతుందిగాని తగ్గదని తెలిసిన ుహల క్ష్మమ్మ-ఆ పిల్ల పడుకున్న గది చాయలకే ఁలేదు ఒక రోజంతా.

తెల్లవారగానే ఆకలేసి వంటింటిలోకి ుచ్చిన కోమలిని పెరటి నూతి వద్ద ముఖం కడ క్కోని రమ్మని పంపింది అత్తగారు. పాతాళంలో వున్న నీటిని చేదుకొని ముఖం కడుక్కోగానే ారసం

ముంచుకొచ్చింది ఆమెకు.

అత్తగారిచ్చిన కాఫీ తాగుతోంటే ప్రాణం లేచి వచ్చింది. ఆరోజంతా ఆ యింటి దినచర్యనే టీవీ చూస్తున్నట్టు చూస్తూ కూర్చుంది.

వాళ్లు ఐశ్వర్యవంతులే. కావాలంటే పట్నంకి మకాం మార్చేసి నౌకర్లను వంట మనిషిని ఏర్పాటు చేసుకొని కాలుమీద కాలేసుకొని దర్జాగా సకల సౌకర్యాలూ అనుభవిం

చవచ్చు. కానీ పల్లెలోనే వుండి కష్ట పడుతున్నారు.

నీటిని చేదుకొని, గేదెల్ని కడిగి పాలు పితికి-సేకరణ కేంద్రంలో అప్పగించి, పొలం పనులు చూసుకొని, వస్తూ వస్తూ గేదెలకు గడ్డిమోపులు మోసుకురావడం మామగారి పని.

ఆయన వయసు డెబ్బై అయినా మెరిసిపోతూ ఆరోగ్యంగా బలిష్ఠంగా కనిపిస్తారు.

ఇంక అత్తగారు. రాండోలు లాంటి రుబ్బురోలులో ఘటోత్కచుని గద లాంటి పొత్రంతో రుబ్బడం, చేటతో చెరగడం, ఇల్లు ఊడ్చడం, వంటపని ఇంటిపని-క్షణం తీరిక లేకుండా బొంగరంలా గిరగిరా తిరుగుతూ అలసట లేకుండా ఎంతపని అయినా ఆనందంగా చేసుకుపోయే ఆమె

వయసు అరవై! వయసు ఇరవై అయినా ఒక అర గంట ఓపికగా పనిచేయలేని తన అసమర్థతకు ఒక మూల సిగ్గుగా ఉంది కోమలికి. తనకు రుబ్బడం చేతగాదు. చెరగడం, కోడడమూ చేతగాదు. తిరగలిలో విసరడం రాదు. పాలు పితకడమూ రాదు. అత్తగారికి సాయం చేయాలని మనసులో వున్నా ఏ పనీ చేతగాక కాలుకాలిన పిల్లిలాగ అత్తగారి వెనకనే తిరగడం మొదలుపెట్టింది.

ఉన్నట్టుండి అత్తగారు అడిగింది-రాత్రి సరిగా నిద్రపట్టిందా-అని...ఏం నిద్ర!

ప్రఫుల్లచంద్ర

ఇంటిలో టీవీ లేదు. నిన్న రోజంతా ఒక సీరి యల్లూ చూడలేదు. దివ్య నిజంగా ఆత హత్య చేసుకుందా? సత్యకి ఆపరేషన్ చేశారా? లాం టివే సవాలక్ష ప్రశ్నలు మెదడుని దొలిచే ంటే ఇంక నిద్ర ఎక్కడ?

కానీ విచిత్రంగా నిన్న ఉన్నంత బాధ ఇ ్రుడు లేదు. టీవీ లేదన్న వాస్తవానికి మనసు అ ాటు పడి మొరాయించడం తగ్గించింది కాబోలు.

అత్తగారి వెన్నంటి తిరగడమే ఒక ఎ ్యకేష న్‌లా అనిపించింది కోమలికి-అలవోకగా ఆమె ఎన్నో విషయాలు చెబుతూ శూలం ంటి ప్రశ్నలు వేస్తోంటో!

''ఒసేయ్ పిల్లా! భర్త హృదయానికి దగ్గర దారి పొట్ట నుంచే. తృప్తిగా భోజనం పెడి వాలు భర్త వశుడైపోతాడు. ఔనుగానీ మ ిడికి నువ్వెన్ని సార్లు తృప్తిగా భోజనం పెట్టావే?''

కోమలి తల వాలిపోయింది. టీవీ ధ సలో పడి-ఎప్పుడూ ఉడికీ ఉడకని మెతుకులు ఉప్పు లేని పప్పు, కారం కూరలే తను వడ్డించే భర్త మంచివాడు కాబట్టి సర్దుకుపోయేవాడు.

గ్రైండర్‌లో రుబ్బిన పిండితో అయితే ్లీలు, పెసరట్లూ బాగుండవని మామగారి అభి్రా యం. ఆయన తృప్తికోసం అరవై ఏళ్ల వయసులో ాడా అత్తగారు స్వయంగా రుబ్బి అట్లూ, డ్లీలు చేస్తుంది. ఎదురుగా కూర్చుని భర్తకు ొసరి క్కొసరి వడ్డిస్తుంది. ఆయన జోకులతో న ్యలతో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా ్రుప్తిగా భోజనం చేసి వాలు కుర్చీలో చుట్ట కాల్చు ంటూ విశ్రమిస్తాడు. కళ్లు మూసుకొని స్వర్గంలో హరి స్తాడు.

అందుకే-భార్యంటే వల్లమాలిన ప్రేమ ఆయ నకు.

మరి తనో? భర్తకు వడ్డించి తిని వండి అన్నట్టు పోయి టీవీ ఎదుట సెటిల్ ియిపో తుంది.

నిజం చెప్పొద్దూ! అత్తగారి వంటలు అ ్రుతం. ఎప్పుడు చేస్తుందో, ఏమో డబ్బాల నిం అరి సెలు, కజ్జికాయలు, జంతికలు స్టాక్ ఉంటుంది. రోజా ఇంటికెందరో వస్తుంటారు. అందర్నీ పేరు పేరునా ఆప్యాయంగా పలకరించి, రానివాళ్ల యోగక్షేమాలు విచారించి, అందరి సమస్యలూ తెలుసుకొని తనకు తోచిన సలహా చెప్పి ఒక అరిసో, జంతికో చేతిలో పెట్టి పంపిస్తుంది అత్తగారు. ఊళ్లో అందరూ ఆమెనో పెద్ద దిక్కుగా ఆరాధిస్తారు. అన్నపూ ర్ణమ్మ అని పొగుడుతారు.

మరి తనో?

పక్కింటిలో ఎవరున్నారో ఎందరున్నారో కూడా తనకు తెలియదు. తన లోకం అంతా టీవీనే.

అత్తవారింట ఐదు రోజులు టీవీ తప్ప అంతా చూస్తూ గడిపిన తర్వాత హఠాత్తుగా కోమలి హృదయంలో వివేకం మొలకెత్తింది. గంభీరంగా ఆలోచిస్తూ ఉండిపోయింది. ఇప్పుడామె కలవరిం చడం లేదు. గోపాలం, సౌందర్య, దివ్య లాంటి వాళ్లెవరూ జ్ఞాపకం రావడం లేదు!

ఒక రోజు సీతాలు వచ్చి తన కష్టాలు చెప్పుకొని ఏడుస్తోంటే ఓదార్చి భోజనం పెట్టి పంపింది మహ లక్ష్మమ్మ. అది వెళ్లాక దాని కథ కోడలికి చెప్పింది.

సీతాలు మొగుడు తాగుబోతు. డబ్బులిమ్మని రోజూ దాన్ని తంతూ వుంటాడు. అత్త పరమ గయ్యాళి. దానికీ డబ్బులు కావాలి. అందుకని కోడల్ని వేపుకు తింటుంది. ఇంక భరించలేక ఆత్మ హత్య చేసుకోడానికి సీతాలు పురుగులు మందు తింటే అది కల్తీ మందు కావడంతో బ్రతికిపోయిం దిగాని భర్తని అత్తనీ మేపలేక అనుదినం చస్తూనే ఉంది.

ఆ కథ విని కోమలి 'ఓహో అలాగా' అని ఊరుకుంది. అంతే!

''చూశావా కోమలీ! అందంగా అలంకరించు కొని అర్థంలేని కష్టాలకు భోరుమని ఏడుస్తూ అలా ఏడ్చినందుకు పారితోషికం తీసుకునే టీవీ పాత్రల్ని చూసి వలవలా ఏడ్చేదానివి. ఇప్పుడు కళ్ల ఎదుట సజీవంగా కనిపిస్తున్న సీతాలు కష్టాలు నిన్ను కది లించలేకపోతున్నాయి. ఎందుకంటే సీతాలు మేక ప్‌లో లేదు. దానివి సొంత డైలాగులు. ఎవరో రాసి పెట్టినవి కావు...మీ నవనాగరికులకు సహజత్వం సరిపడదు. నటనకు దాసోహం అంటారు'' అత్త గారి స్వరంలో లీలగా ఎగతాళి ధ్వనించడంతో-

ఇందాక కోమలి హృదయంలో మొలకెత్తిన వివేకం ఇప్పుడు రెపరెపలాడుతూ ఎదిగింది. ఆలో చిస్తూ ఉండిపోయింది.

అత్తగారికి సాయం చేయాలనే ఉంటుంది కోమలికి. కానీ ఆ యింటిలో తనకు చేతనైన పని ఒక్కటే. ఇంటి చుట్టూ వున్న తోటలోని మొక్క లకు నీళ్లు పోయడం!

నీళ్లు చేది బకెట్ నింపి మోసుకెళ్లి మొక్కలకు నీళ్లు పోస్తోంటే మొదట్లో అలసటగా అనిపించినా తర్వాత మనసుకెంతో హాయిగా అనిపించింది. ఆమె నీళ్లు పోస్తోంటే వెనకనే వచ్చిన మహల క్ష్మమ్మ-''ఆ గులాబీ మొక్క చూశావా? మీ పెళ్లి రోజునే దాన్ని నాటాను. బాగానే ఎదిగి మొగ్గ తొడి గింది. కానీ ఈమధ్యనే చీడ పట్టింది. ఆ చీడ తొల గించి మొక్కను కాపాడుకునే బాధ్యత నీదే సుమా'' అంది.

ఆమె సరదాగా నవ్వుతూ చెప్పినా ఏదో నిగూఢ సందేశం వినిపించి అదేమిటా అని కోమలి ఆలోచిస్తూ ఉండగా శ్రీధర్ వచ్చాడు. ఎప్పుడూ ఆలోచిస్తూ నిస్తేజంగా బొమ్మలా పడివుండే భార్యలో ఇప్పుడు జీవకళ, చైతన్యం చూసి ఆశ్చ ర్యపోయాడు.

భర్త ముఖంలోని ఆనందం, వెలుగూ చూసి కోమలికీ ఉత్సాహం కలిగింది.

''ఏమండీ! వచ్చేశారా? నేను రుబ్బడం, దంచడం, చెరగడం లాంటి పనులన్నీ నేర్చుకొని గాని మన ఇంటికి రాను. ఈలోగా మిక్సీ, వాషింగ్ మెషినూ అమ్మేయండి. టీవీని అవతల పారే యండి'' అంది గోముగా.

''వద్దులే. మిక్సీ, వాషింగ్ మెషిన్‌లతో సిటీల్లో ఎంతో సమయం కలిసివస్తుంది. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలిగాని టీవీ ముందు ఏడుస్తూ కూర్చుని రోగాలు తెచ్చుకోవడం మంచిది కాదు. తాగుడు, జూదం లాంటివి కొంచెం కొంచెంగా ప్రారంభం అయి అదుపులో వున్నట్టుగానే కనిపిస్తూ విజృంభించి మనిషిని బాని సగా చేసుకొని సంసారాల్ని కూలగొడతాయి. అలాగే ఇప్పుడు టీవీ! దానికి మనం బానిస కాకుండా దానినే మన బానిసగా ఉంచుకునే కిటుకు మన చేతివేళ్లలోనే ఉంది. అదే రిమోట్ కంట్రోల్. ఏడుపుగొట్టు సీరియల్ వస్తోంటే టక్కున చానల్ మార్చుకుంటే చాలు. ఆటలూ, జంతువులు, శాస్త్ర విషయాలూ చూపించే ఎన్నో మంచి చానల్స్ ఉన్నా యిగా'' అంది మహలక్ష్మమ్మ.

బుద్ధి వచ్చింది అన్నట్టు లెంపలు వాయించుకుంది కోమలి.

పురుగుల మందు చల్లి గులాబీ మొక్కను సంరక్షించుకునే ప్రయ త్నంలో పడిన కొడుకుని కోడలిని సంతృప్తిగా చూస్తూ నిలబడిపోయింది మహలక్ష్మమ్మ.

★

